క్లుప్తంగా

పలువురి బైండోవర్

రామగిరి(నల్లగొండ) : ఎన్నికల నేపథ్యంలో ప్రివెన్షన్ యాక్ట్ కింద మండలంలోని పలువురు వ్యక్తులను శుక్రవారం తిప్పర్తి తహసీల్దార్ కార్యాలయంలో పోలీసులు బైండోవర్ చేశారు. రెండు వేర్వేరు కేసుల్లో మండలంలోని సర్వారం గ్రామానికి చెందిన ఏడుగురు వ్యక్తులను పోలీసులు ఆధీనంలోకి తీసుకుని తహసీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ ఎస్.శృతికి బైండోవర్ చేశారు.

తిప్పర్తి తహసీల్దార్‌గా పద్మ



రామగిరి(నల్లగొండ): తిప్పర్తి తహసీల్దార్‌గా టి.పద్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన పి.శ్రీనివాస్ నల్ల గొండకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తిరుపతిరావును బదిలీ చేస్తూ ఈ నెల 12న కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయగా బాధ్యతలు స్వీకరించలేదు. ప్రస్తుతం మాడ్గులపల్లి డిప్యూటీ తహసీల్దార్ ఎస్.శివశంకర్ ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా పనిచేస్తుండగా మేడ్చల్ జిల్లాకు చెందిన టి.పద్మను తిప్పర్తి తహసీల్దార్‌గా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కనగల్ : మండల పరిధిలోని కట్టవారిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవస్థానానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు శుక్రవారం రూ.50 వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిర్ర వెంకట్‌రెడ్డి, బత్తుల మల్లయ్య, కొండ అంజయ్య,తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

నకిరేకల్ : మండలంలోని మంగళపల్లి గ్రామంలో వడ్డెబోయిన నాగమణి ఇటీవల మృతి చెందింది. శుక్రవారం బీజీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళపల్లి ఉప సర్పంచ్ చింతల శ్రీను, గునగంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని అయిటిపాముల గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ కొవ్వూరి రంజిత్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మండలంలోని బైక్ మెకానిక్‌లు శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కల్లూరి వెంకన్న, మహమ్మద్ మీరా, ఇస్మాయిల్, చంద్రబాబు, నిమ్మనగోటి శంకర్, పల్లి జలెందర్, చారి, కృష్ణ, ఇబ్రహీం ఉన్నారు.

కొండాపురంలో విష జ్వరాలు

చండూరు : మండలంలోని కొండాపురం గ్రామంలో 15 రోజులుగా విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమాచారం తెలుసుకున్న వైద్యాధికారి రాజు ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం గ్రామాన్ని సందర్శించారు. 200 మందికి పైగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. నీటి పైపులైన్ లీకేజీతో జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని వైద్యాధికారి తెలిపారు.

అన్ని దానాల్లో .. రక్తదానం మిన్న

నల్లగొండ : అన్ని దానాల్లో రక్తదానం ఎంతో గొప్పదని నల్లగొండ డీఎస్పీ ఎం.శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ గురూజీ సౌజన్యంతో ఓ న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ పట్టణంలో చంద్రయాన్–3 విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛానల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇమ్రాన్ సత్తార్, బ్లడ్ బ్యాంక్ టెక్నికల్ సూపర్‌వైజర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

పత్తి రైతులకు అవగాహన

మునుగోడు : పత్తి పంటలో గులాబీ రంగు పురుగులను నివారించేందుకు లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని ఏడీఏ ఎలయ్య సూచించారు. గులాబీ పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రతలపై శుక్రవారం మునుగోడు రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎల్‌డీసీ, దేశపాండే ఆధ్వర్యంలో పలువురు రైతులకు ఉచితంగా లింగాకర్షణ బుట్టలను పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎల్‌డీసీ మేనేజర్ లక్ష్మీనారాయణ, దేశపాండే ప్రతినిధి బి. మహేష్, ఏఈఓలు పాల్గొన్నారు.

బొడ్రాయికి జలాభిషేకం

నార్కట్‌పల్లి : వర్షాలు కురవాలని కోరుతూ చెర్వుగట్టు గ్రామంలో సర్పంచ్ మల్గ బాలకృష్ణ ఆధ్వర్యంలో గ్రామస్తులు బొడ్రాయికి జలాభిషేకం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, బిల్లల సత్తిరెడ్డి, చీర యాదయ్య, రేగట్టె శంకర్‌రెడ్డి, చీర మల్లేష్, భిక్షం, లింగయ్య, వల్లూరి నర్సింహ, లింగయ్య, కృష్ణయ్య ఉన్నారు.

క్రైస్తవుల ఐక్యతకు పాటుపడాలి

రామగిరి(నల్లగొండ): క్రైస్తవుల ఐక్యతకు పాటుపడాలని రెవరెండ్ వై.మోహన్‌బాబు, బి.సామ్యూల్ సజన్, ప్రసాద్ చౌదరి, సామ్యూల్, రమేష్ బాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సెంటినరీ బాప్టిస్టు చర్చిలో నిర్వహించిన జిల్లా దైవజనుల సదస్సులో వారు పాల్గొని ప్రసంగించారు. రెవరెండ్ కత్తి డేవిడ్, సిస్టర్ ప్రీతి ప్రశాంత్, రెవరెండ్ ఎం.రవికుమార్, ప్రదీప్ శామ్యూల్, టి.ఎస్.క్రిస్టోఫర్, ఎస్పీ, జయప్రకాష్, జేపీ ప్రభుచరణ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజలు



నల్లగొండలోని సంతోషిమాత ఆలయంలో హారతి తీసుకుంటున్న మహిళలు



చండూరు : కొండాపురం గ్రామంలో వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళలు

రామగిరి(నల్లగొండ): శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా నల్లగొండ పట్టణంలో మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పాతబస్తీ సంతోషిమాత ఆలయంలో అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, వడి బియ్యం, సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ జిల్లేపల్లి జయరామయ్య, అర్చకులు కారంపూడి మోహనచార్యులు, శ్రీకాంతాచార్యులు, శేషాచార్యులు, సంతోష్, లక్ష్మణ్, మహేష్, శైలజ, కౌన్సిలర్ ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, వట్టి పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నీలగిరి కాలనీలో మహిళలు వరలక్ష్మీ వ్రతాలు చేశారు. అనంతరం వాయినాలు ఇచ్చుకున్నారు.

నకిరేకల్ : శ్రావణ శుక్రవారం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయంలో మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారికి కొత్త చీర, గాజులు, పండ్లు సమర్పించారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ బ్రహ్మదేవర పద్మాకృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షుడు మూడుదుడ్ల యోగానందం, ఆలయ కమిటీ సభ్యులు కందాల మహేందర్, సోమనబోయిన రాంబాబు, గిరిబాబు, కొండ ప్రభాకర్, గిరిబాబు, పాతూరి వెంకట్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నర్సింగ్ హరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా మండలవ్యాప్తంగా మహిళలు వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేశారు. అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. మహిళలు అమ్మవార్లకు వడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, ఎండోమెంట్ అధికారి అంబటి నాగిరెడ్డి, ఆలయ డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

మునుగోడు : మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు శుక్రవారం వరలక్ష్మీ వత్రాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో మహిళలు కుంకుమార్చన చేశారు.



చిట్యాల : కనకదుర్గ ఆలయంలో ..



మునుగోడు : వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు



నకిరేకల్: పూజలో పాల్గొన్న మహిళలు



నల్లగొండ పట్టణంలో వ్రతంలో పాల్గొన్న మహిళలు

బీఆర్‌ఎస్‌ను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలి



నార్కట్‌పల్లి : సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ బండా, ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని చిప్పలపల్లి, మాధవఎడవల్లి గ్రామాల్లో రూ.25 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం వారు శంకుస్థాపన చేశారు. అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తిచేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఓటు అడగనని చెప్పిన మాట ప్రకారమే ప్రాజెక్టులో నీళ్ల రప్పించానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు యానాల అశోక్‌రెడ్డి, సర్పంచ్ వలిగొండ కళమ్మ, ఎంపీటీసీలు బొక్క భూపాల్‌రెడ్డి, పుల్లెంల ముత్తయ్య, మేకల రాజిరెడ్డి, పాటి వెంకట్‌రెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

చిట్యాల : సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులైన ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారనీ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. చిట్యాల మండలం వెలిమినేడు మాజీ సర్పంచ్ మద్దెల మల్లయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు అంతటి నర్సింహతోపాటు వివిధ పార్టీలకు చెందిన 150 మంది కార్యకర్తలు శుక్రవారం నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీలో చేరినవారిలో నాతి అల్లయ్య, లోడె దశరథ, అంతటి అంజయ్య, వరికుప్పల మల్లేశం, రూపని శ్రీను, సుర్కంటి అశోక్‌రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు అర్రూరి శ్రీశైలం, కార్యదర్శి మంకాల ముత్యాలు, ఉప సర్పంచ్ మంకాల మచ్చేందర్, దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జింకల ప్రభాకర్, పిశాటి రాంరెడ్డి, నాతి శ్రీనివాస్, పైళ్ల రఘుమారెడ్డి, చిర్రగోని రవి, సందీప్‌రెడ్డి, మణికంఠ పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శ

నకిరేకల్ : తెలంగాణ రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తాటికల్ గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలవారు నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. పార్టీలో చేరినవారిలో మొగిలి ఎల్లయ్య, కృష్ణ, శివాజీ, మేడ వెంకన్న, నాగరాజు, సాయి, చంద్రయ్య, బండ మీద సతీష్, లక్ష్మీ, సుష్మిత, మాదగోని నర్సయ్య, చనగాని లక్ష్మయ్య ఉన్నారు.

6వ వార్డులో ఎమ్మెల్యే పర్యటన

నకిరేకల్ మున్సిపాలిటీలోని 6వ వార్డు చీమలగడ్డ, ఇతర కాలనీల్లో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మార్నింగ్ వాక్‌లో భాగంగా పర్యటించారు. వార్డులో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ మట్టిపల్లి కవిత వీరు, పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, మంగినపల్లి రాజు తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు తెలియజేయాలి



మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి బసనగౌడ పాటిల్

మునుగోడు : పేదరిక నిర్మూలన కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత బీజేపీ నాయకులపై ఉందని కేంద్ర మాజీ మంత్రి, కర్ణాటక విజయపురి ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ అన్నారు. ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మునుగోడులోని బీజేపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, దోనూరి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి దర్శనం వేణు, వేదాంతం గోపినాథ్, మండల అధ్యక్షుడు తాటికొండ సైదులు, బూడిద లింగయ్య యాదవ్, జాల వెంకన్న, మాదగోని రాజేష్ గౌడ్, పందుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

'పొత్తు ధర్మాన్ని విస్మరించిన బీఆర్‌ఎస్'

మర్రిగూడ : మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీని ఓడించడమే లక్ష్యమని వామపక్షాలతో పొత్తు పెట్టుకుని.. నేడు ఆ పొత్తు ధర్మాన్ని బీఆర్ఎస్ పార్టీ విస్మరించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం మండలంలోని కొండూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికలో సీపీఐ, సీపీఎం పార్టీలు బీఆర్ఎస్‌కు బాసటగా నిలబడ్డాయన్నారు. నేడు సీఎం కేసీఆర్ ఏకపక్షంగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వామపక్షాల అభ్యర్థి మునుగోడు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలుస్తారని అన్నారు. సీపీఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, సహాయ కార్యదర్శి బూడిద సురేష్, ఆకుల రఘుమయ్య, చల్లం పాండురంగారావు, కల్లెం యాదగిరిరెడ్డి, ఆకుల వెంకట్రామ్, ఐతగోని వెంకటయ్య పాల్గొన్నారు.

మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



చామలపల్లి గ్రామంలో మాట్లాడుతున్న చలమల్ల

చండూరు : మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని చామలపల్లి, చండూరు, అంగడిపేట గ్రామాల్లో శుక్రవారం ఆయన ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ తాను రైతు బిడ్డనని, ప్రజలంతా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా గృహలక్ష్మీ, రైతు రుణమాఫీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి గిరిబాబు, సురిగి నర్సింహగౌడ్, ఖలీల్, సమీర్, జావీద్, కృష్ణ, మారయ్య, జన్ను, సురేష్, బెల్లంకొండ శేఖర్, రఫీ, అశోక్ రహీం బాబా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

నాంపల్లి : కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని టీ పీసీసీ అధికార ప్రతినిధి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని దామెర, నేరెళ్ళపల్లి, నర్సింహులగూడెం గ్రామాల్లో శుక్రవారం ప్రజాచైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణ బీఆర్ఎస్ పాలనలో అప్పుల తెలంగాణగా మారిందన్నారు. కుటుంబ పాలన అంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ త్వరలో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి.గఫార్, హనుమంతచారి, దామెర యాదయ్య, వేలాద్రి, చాంద్‌పాషా, సంజీవ, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి



మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : తక్కువ వేతనంతో 20 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న రెండో ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట రెండో ఏఎన్ఎంలు టెంట్ కింద వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ రెండో ఏఎన్ఎంల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. యూనియన్ అధ్యక్షురాలు రత్నకుమారి, కార్యదర్శి నర్సమ్మ, విజయలక్ష్మి, ప్రమీల, అలివేలు, హైమావతి, ధనలక్ష్మి, గీతారాణి, అనిత, మంజుల, సునిత, వెంకటమ్మ, కళావతి, కాంతమ్మ, సుశీల, సత్యమ్మ, జయంతి, ఉమారాణి పాల్గొన్నారు.

కొత్త ఓటర్లకు దరఖాస్తులు స్వీకరించండి

నకిరేకల్ : ఓటర్ జాబితాలో తప్పులులేకుండా సవరించి కొత్తగా ఓటు దరఖాస్తులను స్వీకరించాలని తహసీల్దార్ ప్రసాద్‌నాయక్ సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పోలింగ్ బూత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 26, 27, సెప్టెంబర్ 2,3 తేదీల్లో అన్ని పోలింగ్ స్టేషన్‌లలో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాంప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో స్వీపర్ల నిరసన

నల్లగొండ టౌన్ : జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట స్వీపర్లు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పోలె సత్యనారాయణ, అవురేశి మారయ్య, కారింగ్ రవి తదితరులు పాల్గొన్నారు.

29న మహాధర్నా

నల్లగొండ టౌన్ : కార్మికుల హక్కుల సాధన కోసం ఈ నెల 29న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాకు జిల్లా నుంచి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు బొంగరాల నర్సింహ, ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు.

రోడ్డుపై దిగబడిన ఇసుక లారీ

మునుగోడు : మండలంలోని కోతులారం గ్రామం వద్ద బీటీ రోడ్డుపై ఇసుక లారీ శుక్రవారం దిగబడడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలివెల వాగు ఆనుకుని ఉన్న ఓ రైతు వ్యవసాయ భూమి నుంచి ప్రభుత్వ అనుమతితో కొద్దిరోజులుగా ఇసుక తరలిస్తున్నారు. అయితే ఇసుక లారీల్లో అధికంగా లోడు చేసి తీసుకెళ్తుండడంతో రోడ్డంతా ధ్వంసం కావడంతోపాటు లారీలు దిగబడుతున్నాయని ఆ గ్రామ సర్పంచ్ జాజుల పారిజాత ఆరోపిస్తున్నారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని అన్నారు.

ఎమ్మెల్యే టికెట్‌కు నేతకాని కృష్ణయ్య దరఖాస్తు



దరఖాస్తు అందజేస్తున్న నేతకాని కృష్ణయ్య

నార్కట్‌పల్లి : కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కోసం నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామ మాజీ సర్పంచ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి నేతకాని కృష్ణయ్య శుక్రవారం గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఆయన వెంట చెర్వుగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పున్నపురాజు యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు వారాల రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్‌రెడ్డి, చీర లింగస్వామి, మాదగోని గోపిగౌడ్, వంటిపాక శివ, కట్ట సాయి ఉన్నారు.

పోకల దేవదాసు దరఖాస్తు

చిట్యాల : చిట్యాల మున్సిపాలిటీకి చెందిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్‌కోసం దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో దరఖాస్తు ఫారం అందజేశారు. ఆయనవెంట గార్లపాటి చంద్రశేఖర్, చేపూరి శేఖర్‌రెడ్డి, ఎ.లింగస్వామి తదితరులు ఉన్నారు.

పునరావాసం కల్పించాలి

మర్రిగూడ : శివన్నగూడ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న వెంకేపల్లి గ్రామస్తులకు చింతపల్లి మండలంలోని మదనాపురం వద్ద పునరావాసం కల్పించాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ మంచిరెడ్డి మహేందర్‌రెడ్డికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందుర్తి రెవెన్యూ పరిధిలో పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, మదనాపురం వద్దనే పునరావాసం కల్పించాలని గ్రామ పంచాయతీ తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో షేక్ రఫీక్, యాదయ్య, పర్వతాలు, భిక్షం, ఇబ్రహీం, అంజయ్య, నర్సింహ, ఈదయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కంచర్ల జన్మదిన వేడుకలు



నల్లగొండ టూ టౌన్: బర్త్ డే కేక్ కట్‌చేస్తున్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం నల్లగొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వీటీ కాలనీలో క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో కేక్ కట్ చేయించి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు పానగల్‌లోని ఛాయ సోమేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే జన్మదినం పురస్కరించుకొని వేదపండితులు ఆయుష్య హోమం నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయాల్లో బీఆర్ఎస్ నాయకుల పూజలు

ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పానగల్ రోడ్‌లో ఉన్న శ్రీ రేణుక ఎల్ల మ్మ ఆలయం, వీటీ కాలనీలోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు పూజలు నిర్వహించారు. పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి సందినేని జనార్దన్‌రావు, మాలె శరణ్యారెడ్డి, అంబటి వెంకన్న, నిమ్మనగోటి కృష్ణయ్య, కొంగల సతీష్, యాట వీరారెడ్డి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నాగులపల్లి శ్యాంసుందర్, శ్రీపాద కృష్ణమాచారి, కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్, దోనాల నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

దర్వేశిపురం ఆలయంలో..

కనగల్ : దర్వేశిపురం రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఎమ్మెల్యే కంచర్ల జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశం గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, ఎర్రబెల్లి నర్సిరెడ్డి, కారింగు పార్వతమ్మజానయ్య గౌడ్, అల్లుబెల్లి నర్సింహారెడ్డి, మర్రి రేణుక, కృష్ణయ్య, వెంకట్‌రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన స్వగ్రామం ఉరుమడ్లలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తుల సమక్షంలో కేక్ కట్ చేశారు. జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ పెద్దబోయిన సత్తయ్యయాదవ్, ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా తిప్పర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి, వనపర్తి నాగేశ్వర్ రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నోట్‌బుక్‌లు అందజేత

నల్లగొండ రూరల్ : ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని దోనకల్ గ్రామంలో బీఆర్ఎస్ యువజన సంఘం నాయకులు పాలకూరి హరీష్‌గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్లు, నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జానకమ్మ, స్వామి గౌడ్, నర్సింహ, సాయి తదితరులు పాల్గొన్నారు.

చారుమతిలో అన్నదానం

ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా పానగల్‌లోని చారుమతి అనాథాశ్రమంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్నదానం చేశారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున, వంశీ, క్రాంతి, అరవింద్‌గౌడ్, ఖాదర్, రాము, వర్మ, ఆశ్రమ నిర్వాహకురాలు శ్రీలత పాల్గొన్నారు.



నల్లగొండ టూటౌన్ : రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు



కనగల్ : ఎమ్మెల్యే కంచర్ల జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఆర్‌ఓ దామోదర్‌రావు

చండూరు : మునుగోడు నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్ రావు సూచించారు. చండూరు తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విధి నిర్వహణలో అలసత్వం వహించరాదని హెచ్చరించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లు, పోలీస్ అధికారులు, చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య, చౌటుప్పల్, చండూరు, నాంపల్లి సీఐ లు, చండూరు ఎస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

నల్లగొండ టూటౌన్ : మన ఇంటి ఆవరణతోపాటు పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. హరిత శుక్రవారంలో భాగంగా పానగల్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా ఇళ్లలోని కూలర్లలో నీరు తొలగించడం, పూల కుండీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని అన్నారు. మున్సిపల్ ఏసీపీ నాగిరెడ్డి, డీఈ వెంకన్న, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శంకర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.